

# మనం

తూర్పు పశ్చిమ, కృష్ణ జిల్లాలు

శుక్రవారం 04 07- 2025

4 పేజీలు




# కూటమి ఏడాది సుపరిపాలనలో తొలి అడుగు నరేంద్ర పట్నంలో ఇంటింట ప్రచారం

## కార్యక్రమంలో పాల్గొన్న... రాజ్యసభ సభ్యులు సానా సతీష్, జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్



**జగ్గంపేట జూన్ 3:మనం న్యూస్ :** కాకినాడ జిల్లా జగ్గంపేట నియోజకవర్గం. కూటమి ప్రభుత్వం ఏడాది సుపరిపాలనలో తొలి అడుగు విజయం రాష్ట్ర ప్రజలకు అంకితమని, వారి సంక్షేమమే ధ్యేయంగా భవిష్యత్తు పాలన ఉంటుందని రాజ్యసభ సభ్యులు సానా సతీష్ అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా జూలై 2వ తేదీ నుంచి ప్రారంభమైన సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటి ప్రచార కార్యక్రమంలో భాగంగా జగ్గంపేట మండలం నరేంద్ర పట్నం గ్రామంలో కాకినాడ జిల్లా టిడిపి కార్యాలయ కార్యదర్శి బుర్రి సత్తిబాబు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి రాజ్యసభ సభ్యులు సానా సతీష్, కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ముఖ్యఅతిథిగా హాజరై ఇంటింటా ప్రచారం ప్రారంభించారు. ఇంటింటికి వెళ్లి ఏడాదిలో కూటమి పాలనలో జరిగిన అభివృద్ధి, సంక్షేమం ప్రజలకు వివరించారు. అలాగే ప్రజాభిప్రాయాలు సేకరించి మై టిడిపి యాప్ లో పొందుపరిచారు. ఈ సందర్భంగాసతీష్, నవీన్ మాట్లాడుతూ గత ఏడాది కాలంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేసిందని, కరపత్రాలు పంచుతూ వివరించారు. 2014 - 2019 లో అభివృద్ధి, సంక్షేమం రెండూ చేసినా, ప్రజలకు సరిగా చెప్పలేకపోయిన కారణంగా 2019లో పార్టీకి నష్టం కలిగిందని గుర్తుచేశారు. ఈసారి అలాంటి పొరపాటు జరగకూడదని, చేసిన ప్రతి మంచి పనిని ప్రజల్లోకి తీసు కెళ్తున్నామన్నారు. వైసీపీ హయంలో రాష్ట్ర బ్రాండ్ ఇమేజ్ దెబ్బతిందని, కానీ ఇప్పుడు పారిశ్రామిక వేత్తలు తిరిగి విశ్వాసంతో నవ్యాంధ్రలో రూ. 9.34 లక్షల కోట్లతో పెట్టుబడులకు ఒప్పందాలు చేసుకున్నారని తెలిపారు. వీటి ద్వారా 8.5 లక్షల ఉద్యోగాలు సృష్టించే అవకాశం ఉందన్నారు. గూగుల్, టీసీఎస్, కాగ్నిజెంట్ వంటి అంతర్జాతీయ సంస్థలు రాష్ట్రంలో పెట్టుబడులకు ముందుకు రావడం కూటమి ప్రభుత్వ ఘనత అని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం దేశంలోనే అతిపెద్ద స్థాయిలో 65 లక్షల మందికి పింఛన్లు అందిస్తుండగా, ఇందుకు ఏడాదికి రూ.34 వేల కోట్లు ఖర్చవుతున్నట్లు చెప్పారు. సూపర్ 6 హామీలలో భాగంగా తల్లికి వందనం పథకం కింద 67.27 లక్షల విద్యార్థులకు నగదు జమ చేశామని, దీపం -2 కింద ఏడాదికి 3 ఉచిత గ్యాస్ సిలిండర్లు, ఉచిత బస్సు ప్రయాణం ఆగస్టు 15 నుంచి మహిళలకు అమలు, డీఎస్సీ ద్వారా 16,347 ఉపాధ్యాయ పోస్టుల భర్తీ, అన్నదాత సుఖీభవ, మత్స్యకార భరోసాకు రూ.250 కోట్లు, 204 అన్నా క్యాంటీన్ల ద్వారా రూ.5 కే నాణ్యమైన భోజనం,అర్చకులకు, నాయీ బ్రాహ్మణులకు, పాస్టర్లకు, ఇమామ్ మౌజన్లకు గౌరవ వేతనాలు అందిస్తున్నట్లు సతీష్ , నవీన్ వెల్లడించారు. అలాగే పోలవరం ప్రాజెక్టు, అమరావతి నిర్మాణం, ల్యాండ్ టైటిలింగ్ యాక్టర్ రద్దు, 77 ప్రాజెక్టుల పథకాల పునరుద్ధరణ వంటి అభివృద్ధి జరుగుతుందన్నారు. ప్రతిపక్ష హోదా లేని పార్టీలు కూటమి ప్రభుత్వంపై విష ప్రచారం చేస్తూ, కుల, మతాల పేరిట రెచ్చగొడుతున్నాయని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కూటమి ప్రభుత్వం మంచి ప్రభుత్వమని, జరుగుతున్న మంచిని ప్రజల్లోకి తీసుకెళ్లి వారి దీవెనలు తీసుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో తోట నవీన్, ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, కొత్త కొండబాబు, బస్వా చినబాబు, పాండ్రంగి రాంబాబు, అధిక సంఖ్యలో తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## లక్కవరం పోలీస్ స్టేషన్ ను సందర్శించిన డీఎస్పీ రవిచంద్ర

### సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సుభాష్



**జంగారెడ్డిగూడెం రూరల్ జులై 3 (మనం న్యూస్) :** జంగారెడ్డిగూడెం మండలంలోని లక్కవరం పోలీస్‌స్టేషన్‌ను డి.ఎస్.పి రవిచంద్ర గురువారం తనిఖీ చేశారు ఆయన ముందుగా పోలీసుల గౌరవ వందనం స్వీక రించారు.అనంతరం రిసెప్షన్, కోర్టు డ్యూటీ ఆఫీసర్, స్టేషన్ రైటర్,ప్రాసెస్అప్లికేషన్‌ల ద్వారా తనిఖీ చేసి సిబ్బందికి సూచనలు చేశారు.పెండింగ్‌లో ఉన్న కేసుల ఫైల్స్‌రికార్డులను పరిశీలించారు అనంతరం డి.ఎస్.పి రవిచంద్ర మాట్లాడుతూ పోలీస్‌స్టేషన్‌కు వచ్చే వారితో మర్యాదగా మెలగాలన్నారు గ్రామాల్లో గస్తీ పెంచాలని డయల్ 112 ఫిర్యాదుకు వేగంగా స్పందించాలన్నారు సర్కిల్ ఇన్స్పెక్టర్ యం.వి సుభాష్ ఎస్ఐ శశాంక ఆయన వెంట ఉన్నారు.

## రైతు శ్రేయస్సు ఎన్డీఏ ప్రభుత్వ లక్ష్యం







**తాళ్లపూడి, 3 జూలై (మనం న్యూస్):** రైతు శ్రేయస్సే ద్యేయంగా ఎన్డీయే ప్రభుత్వం పని చేస్తోంది అని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు. గురువారం తాళ్లపూడి మండలం తాడిపూడి ఎత్తిపోతల పథకం నుండి ఈ సీజన్ కు సాగు నీరు విడుదల చేసారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన మంత్రి నిమ్మల కు కొవ్వూరు ఆర్డీఓ రాణి శుష్మిత, ఇరిగేషన్ అధికారులు స్వాగతం పలికారు. పూజా కార్య క్రమాలు అనంతరం మోటారు ఆన్ చేశారు. ఈ సందర్భం లోనే గోధావరి నది కి పూజలు నిర్వహించి హారతు లిచ్చారు. తాడిపూడి ఎత్తిపోతల నుండి 2 లక్షల 6 వేల ఎకరాలకు సాగు నీటి లక్ష్యం కాగా 1లక్ష 57 వేల ఎకరాలకు సరఫరా చేస్తున్న విషయాలను ఇరిగేషన్ అధికారులు మంత్రికి వివరించారు. ఈ కార్యక్రమం లో కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు, పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు, గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట్రాజు, కొవ్వూరు టీడీపీ ద్విసభ్య కమిటీ సభ్యులు జొన్నలగడ్డ సుబ్బరాయ చౌదరి, కంట మని రామకృష్ణ, తాళ్లపూడి మండల నాయకులు కోటారు వెంకట్రావు, నామన పరమేశ్వరరావు, పైడిమెట్ట ఎత్తి పోతల అధ్యక్షులు ముళ్ళపూడి రామచంద్రరావు, గన్నిన సత్తి బాబు, జనసేన అధ్యక్షులు గంటా కృష్ణ, ఇరిగేషన అధికారులు ఎస్.ఈ సుగుణాకర్, ఈ.ఈ. ఏసుబాబు, డి.ఈ అప్పారావు, రామేశ్వర్, ఏ.ఈ. శ్రీనివాస్, హర్ష వర్ధన్, కొవ్వూరు ఆర్డీఓ తో పాటు తాళ్లపూడి తహసీల్దార్ లక్ష్మీ లావణ్య, ఎంపీడీఓ వేణు గోపాల రెడ్డి, ఆర్.ఐ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పర్యాటక, అతిథ్య రంగాల్లో విస్తృత అవకాశాలు







### విశాఖపట్నంలోని సన్ ఇంటర్నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టూరిజం అండ్ మేనేజ్‌మెంట్ కాలేజీని సందర్శించి అక్కడి విద్యార్థులతో ముఖాముఖిలో పాల్గొన్న మంత్రి కందుల దుర్గేష్

### జాతీయ పర్యాటక యూనివర్శిటీని ఆంధ్రప్రదేశ్ లో నెలకొల్పాలని కేంద్రానికి విన్నవించామని వెల్లడి

### అతిథ్య రంగం రోజురోజుకు విస్తరిస్తోందని, అవకాశాలు అందిపుచ్చుకోవాలని యువతకు సూచన

**విశాఖపట్నం జులై 3 మనం న్యూస్ :** ఎక్కువ మందికి ఉపాధిని చూపిస్తూ, ఏటా వృద్ధి నమోదు చేస్తున్న రంగాల్లో ఆతిథ్య రంగం చాలా ముఖ్యమైందని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. గురువారం విశాఖ ద్వారకానగర్ లోని సన్ ఇంటర్నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టూరిజం అండ్ మేనేజ్‌మెంట్ కాలేజీని సంబంధిత యాజమాన్యం విజ్ఞప్తి మేరకు భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావుతో కలిసి మంత్రి కందుల దుర్గేష్ సందర్శించారు. అనంతరం అక్కడ విద్యనభ్యసిస్తున్న విద్యార్థులతో ముఖాముఖిలో పాల్గొన్నారు. విద్యార్థులు అడిగిన పలు ప్రశ్నలకు మంత్రి దుర్గేష్ సమాధానాలు వెల్లడించారు. గతేడాది విజయవాడలో వెస్టిన్ కాలేజ్ ఆఫ్ హోటల్ మేనేజ్ మెంట్ విద్యార్థులతో జరిగిన కాఫీ అండ్ కన్వర్జేషన్ కార్యక్రమంలో అతిథ్య రంగ అవకాశాలను అందపుచ్చుకోవాలని యువతకు స్పష్టం చేశానని గుర్తుచేశారు. అతిథ్య రంగం రోజురోజుకు విస్తరిస్తోందని, ఆర్థిక వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్న పర్యాటక, అతిథ్య రంగాల్లో విస్తృత అవకాశాలున్నాయని, వాటిని అందిపుచ్చుకోవాలంటే బాగా చదివి అత్యుత్తమంగా రాణించాలని విద్యార్థులకు సూచించారు. రాష్ట్రంలో పర్యాటకాభివృద్ధి జరుగుతోందని, హోటళ్లు, రెస్టారెంట్లు, రిసార్ట్స్ ఇతరత్రా అనేకంగా పెట్టుబడులు వస్తున్నాయన్నారు. ప్రస్తుతం పర్యాటకం మీద దేశవ్యాప్తంగా ప్రజల్లో ఆసక్తి పెరిగిన దృష్ట్యా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో పర్యాటక ప్రాంతాల అభివృద్ధి ఎంతైనా అవసరముందని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. పర్యాటకులను ఆకర్షించేలా, ఈ రంగంలో విద్యార్థులకు నైపుణ్యాలను అందించే జాతీయ పర్యాటక యూనివర్శిటీని ఆంధ్రప్రదేశ్ లో నెలకొల్పాలని కేంద్రానికి విన్నవించామన్నారు. తద్వారా నైపుణ్యవంతులైన యువతను తీర్చిదిద్దే అవకాశం రాష్ట్రానికి వస్తుందన్నారు. ఎంతో చారిత్రక, సాంస్కృతిక నేపథ్యం, విభిన్న పర్యాటక ప్రాంతాలు కలిగిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం జాతీయ పర్యాటక యూనివర్శిటీకి అనుకూలంగా ఉంటుందని, ఈ అంశాన్ని పరిశీలనలో ఉంచాలని కేంద్రానికి విజ్ఞప్తి చేసినట్లు మంత్రి కందుల దుర్గేష్ విద్యార్థులకు తెలిపారు. ఈ సందర్భంగా అన్ని అవకాశాలున్న విశాఖలో యూనివర్సిటీని నెలకొల్పితే బాగుంటుందని విద్యార్థులు కోరారు. ఈ అంశంపై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతో చర్చించి తగు నిర్ణయం తీసుకుంటామని మంత్రి దుర్గేష్ అన్నారు.

## పవన్ కళ్యాణ్ 'హరిహర వీరమల్లు' ట్రైలర్ ఆవిష్కరణ:

### జనసేన శ్రేణుల, మెగా అభిమానుల సంబరాలు!



**రాజమహేంద్రవరం, జులై 3, మనం న్యూస్ :** రాజమహేంద్రవరం నగరంలో జనసేన పార్టీ అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ నటించిన ప్రతిష్టాత్మక చిత్రం 'హరిహర వీరమల్లు' ట్రైలర్ ఆవిష్కరణ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. స్థానిక సాయి కృష్ణ థియేటర్లో అనుశ్రీ సినిమా అధినేత శ్రీ అనుశ్రీ సత్యనారాయణ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది. జనసేన కార్యకర్తలు, పవన్ కళ్యాణ్ అభిమానులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఈ వేడుకను ఉత్సాహంగా జరుపుకున్నారు. పవన్ కళ్యాణ్ ట్రైలర్ విడుదల సందర్భంగా థియేటర్ పరిసరాలు పండుగ వాతావరణాన్ని తలపించాయి. అభిమానుల కోలాహలం, "జై పవన్ కళ్యాణ్" నినాదాలతో సాయి కృష్ణ థియేటర్ మార్మోగిపోయింది. అభిమానులు కేరింతలు, ఈలలతో తమ అభిమాన నటుడి కొత్త సినిమా ట్రైలర్‌ను స్వాగతించారు. ఈ సందర్భంగా అనుశ్రీ సినిమా అధినేత అనుశ్రీ సత్యనారాయణ మాట్లాడుతూ, ఈరోజు ఉప ముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్ సినిమా హరిహర వీరమల్లు ట్రైలర్ సూపర్ సూపర్ హిట్ అని పేర్కొన్నారు. ఈ సినిమా జూలై 24న విడుదలవుతున్న శుభసందర్భంగా సినిమా సూపర్ డూపర్ హిట్ అవుతుందని ఆయన పేర్కొన్నారు. జనసేన కార్యకర్తగా తాను మొదలుపెట్టిన ప్రస్థానం ఇప్పటికీ అదే అభిమానంతో కొనసాగుతుందని, మెగా కుటుంబం పట్ల అపారమైన గౌరవం, అభిమానంతో అన్ని కార్యక్రమాలను నిర్వహిస్తానని ఆయన పేర్కొన్నారు. పవన్ కళ్యాణ్ ఉప ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత విడుదలవుతున్న సినిమా కావడంతో 'హరిహర వీరమల్లు' ట్రైలర్‌కు విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# వ్యవసాయాన్ని లాభసాటి చేసేందుకే ఆధునిక యంత్రాలు

## డ్రోన్ పంపిణీ చేసిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ





**జగ్గంపేట జూన్ 3, మనం న్యూస్ :** కాకినాడ జిల్లా జగ్గంపేటనియోజకవర్గం0డేపల్లిమండలం. వ్యవసాయాన్ని లాభసాటి చేయాలని దేశంలోనే తొలిసారిగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 80% రాయితీతో రైతులకు డ్రోన్లు అందిస్తోంది ఎమ్మెల్యే జ్యోతులను నెహ్రూ అన్నారు.జగ్గంపేట ఎమ్మెల్యే క్యాంప్ లో గండేపల్లి మండలం సూరంపాలెం గ్రామానికి చెందిన శ్రీ వెంకటేశ్వర సిహెచ్ సి రైతు గ్రూపుకు డ్రోన్ అందించారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఏపీలో వ్యవసాయ పెట్టుబడులను తగ్గించడానికి సకాలంలో పురుగు మందులు మరియు సూక్ష్మ ఎరువులను పంటలకు అందించడానికి వ్యవసాయ డ్రోన్ పరికరాలను వినియోగించేలా సబ్సిడీపై వాటిని ప్రభుత్వం సరఫరా చేస్తుందనివాటితో అన్నదాతలు ఎరువులు, పురుగుమందులు పిచికారీ చేసేలా చర్యలు తీసుకుంటోంది. సాగుకు సాంకేతికతను జోడిస్తే ఖర్చులు ఆదా అవుతాయని, సేద్యం లాభసాటిగా మారుతుందని ఈ ఏడాది ప్రభుత్వం జిల్లాల వారీగా పరిమితంగా రైతు గ్రూపులకు డ్రోన్లు అందిస్తుందని అందులో భాగంగా ఈరోజు సూరంపాలెం గ్రామానికి చెందిన శ్రీ వెంకటేశ్వర సిహెచ్ సి రైతు గ్రూపు అందించామని అన్నదాతలను ప్రోత్సహించడానికి రాష్ట్రానికి 875 యూనిట్లు మంజూరు చేసింది. ఐదుగురు రైతుల గ్రూపును లబ్ధిదారులుగా గుర్తించింది. జిల్లాల వారీగా ఎంపిక పూర్తి చేసి వ్యవసాయ శాఖతో వారికి శిక్షణ ఇప్పించింది. ఈ డ్రోన్లు అందిస్తున్నామని రూ.8 లక్షల రాయితీతో : ఒక్కో యూనిట్ ధర రూ.9.80 లక్షలు. ఇందులో రైతుల వాటా రూ.1.96 లక్షలు. మిగిలిన రూ.8 లక్షలు ప్రభుత్వమే భరిస్తుంది. రైతుల వాటాను బ్యాంకుల ద్వారా రుణమిప్పించి డ్రోన్ కంపెనీలకు చెల్లించేలా చర్యలు తీసుకుంది. ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు. పోతుల మోహనరావు, కుంచే రాజా, అడబాల భాస్కరరావు, ఉంగరాల రాము, ఏడిఏ జి శ్రీనివాస్, బొల్లంరెడ్డి రామకృష్ణ, గండేపల్లి మండల వ్యవసాయ అధికారి రెడ్ల శ్రీరామ్, త వటం వీరభద్రరావు, ఐఓబి బ్యాంక్ మేనేజర్, సూరంపాలెం విహెచ్ఎ సాయికిరణ్, గ్రూప్ సభ్యులు పాల్గొన్నారు.

# కూటమిది అభివృద్ధి - వైసీపీది విధ్వంసం

## కూటమి అధికారంలోకి వచ్చాక మౌలిక సదుపాయాలతో కళకళలాడుతున్న గ్రామాలు.

## సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు.








**రావులపాలెం జూలై 03 మనం న్యూస్.** విధ్వంసమే ఆలంబనగా పనిచేసిన వైసీపీ ప్రభుత్వానికి, అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తున్న కూటమి ప్రభుత్వానికి మధ్య ఉన్న వ్యత్యాసాన్ని ప్రజలు గమనిస్తున్నారని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వ్యాఖ్యానించారు. గురువారం రావులపాలెం మండలం లక్ష్మీ పోలవరం గ్రామంలో జరిగిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. మొదటగా గ్రామంలో ఉన్న రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్, అన్న ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. తరువాత ఆయన ప్రజలతో మమేకమయ్యారు. గత ఐదేళ్లలో గ్రామాల్లో ఒక్క అభివృద్ధి కార్యక్రమం కూడా జరగలేదని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలోనే ఎన్నో పనులు చేపట్టామని ఆయన తెలిపారు. ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వ ఏడాది పాలనలో అమలుపరిచిన హామీలు, సంక్షేమం, అభివృద్ధి గురించి వివరించారు. స్వయంగా ఎమ్మెల్యే ప్రజలను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం ద్వారా లబ్ధి పొందిన పలువురు ఎమ్మెల్యే బండారు వద్ద తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ హయాంలో గ్రామాల్లో రాష్ట్రంలో భయానకమైన వాతావరణం ఉండేదని కూటమి అధికారంలోకి వచ్చాక ప్రశాంతత నెలకొందని అన్నారు. విధ్వంసం పాలైన రాష్ట్రాన్ని గాడిన పెట్టి వికాసం దిశగా పయనింపచేస్తున్నామన్నారు. సుపరిపాలనలో తొలి అడుగులో భాగంగా ఇంటింటికి వెళ్లి పలకరిస్తున్నప్పుడు ప్రజల కళ్ళల్లో ఆనందం కనిపిస్తుందని ఆయన ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు.

# గోదావరి నదిలో పేరుకుపోయిన ప్లాస్టిక్ వ్యర్థాలు




**రాజమహేంద్రవరం, మనం న్యూస్, జూలై 03 :** అధ్యాత్మిక, సాంస్కృతిక, చారిత్రక రాజధాని రాజమహేంద్రవరం. అఖండ గోదావరి ప్రాజెక్ట్ తో రాజమహేంద్రవరానికి మరింత పర్యాటక శోభ తెస్తామన్న పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ ఆశయాలకు కొందరు అధికారులు ఉదాసీనా వైఖరి కారణంగా ఆయన ఆశయాలకు తూట్లు పడుతున్నాయి.


**కంపుగొడుతున్న కోటిలింగాల ఘాట్.. :**




నిత్యం వేలాది మంది యాత్రికులు, స్థానికులు కోటిలింగాలు, పుష్కరఘాట్. గౌతమి ఘాట్ లను సందర్శిస్తుంటారు. గోదావరి నది పుణ్య స్నానాలు ఆచరించి దైవదర్శనం చేసుకుంటారు. అంతటి పవిత్రమైన గోదావరి నది అధికారుల అలసత్వం కారణంగా కనీసం పుణ్య స్నానాలు ఆచరించాలంటే బయటపడే దుస్థితికి తీసుకువచ్చారు. రేవుల్లో కలుషిత నీరు, ప్లాస్టిక్ వ్యర్థాలు, నాచు పేరుకుపోవడంతో పుణ్య స్నానాలు ఆచరించకుండా వెనుదిరుగుతున్నారు.

- చోద్యం చూస్తున్న అధికార యంత్రాంగం
- ప్లాస్టిక్ కారణంగా అంతరించిపోతున్న జలజీవచరాలు
- కంపుకొడుతున్న కోటిలింగాల ఘాట్
- పెరుగుతున్న ప్లాస్టిక్ వినియోగం

**పుష్కర ఘాట్ నందు ఇదే పరిస్థితి ..**




నిత్యం కళకళలాడుతూ ఎందరికో వేదికగా మారింది. పుష్కర్ ఘాట్ సహా వ్యర్థాలకు నిలయంగా మారింది. భక్తుల తాకిడి ఎక్కువగా ఉండడంతో స్థానిక అధికారి జీవి రమణ తమ సిబ్బందితో పుష్కర ఘాట్ లో కొట్టుకు వస్తున్న నాచు ఎప్పటికప్పుడు తీయించి వేయడంతో కాస్త మెరుగ్గా ఉందని పలువురు అంటున్నారు.

**కోట్లాది రూపాయలు గంగ పాలు ...**

ఘాట్ల నిర్మాణానికి కోట్లాది రూపాయలు ఖర్చు చేసిన ధనం గంగపాలౌతున్నాయి. సరైన మెయింటెన్స్ లేక మెట్లపైనే మొక్కలు, పాదులు, తుప్పలు మొలవడంతో అక్కడి ప్రదేశమంతా మట్టితో పుడుకుపోతుంది. దీంతో టైల్స్ పూర్తిగా దెబ్బతింటున్నాయి. మరోపక్క నల్లా ఛానల్ నుండి డ్రెన్ వాటర్ గోదావరిలోకి రావడం తద్వారా ప్లాస్టిక్ వ్యర్థాలు ఘాట్ మొత్తం కమ్మివేస్తున్నాయి. నల్లా ఛానల్ పక్కనే ఉన్న కాలభైరవ స్వామి టెంపుల్ ఎదురుగా కనీసం స్నానమాచరించడానికి కూడా అవకాశం లేకుండా పూర్తిగా ప్లాస్టిక్ వ్యర్థాలు పేరుకుపోయాయి.

**ఘాట్లలో వ్యర్థాలపై మంత్రి స్పందించాలి..**

కోటిలింగాల ఘాట్లో నీరు తక్కువగా ఉండటం, నల్ల ఛానల్ నుండి మురికి నీరు గోదావరిలో దిగడం, ఆ పక్కన గోదావరి మెలిక (మలుపు) రావడంతో నల్లా ఛానల్ నుండి వస్తున్న ప్లాస్టిక్ వ్యర్థాలు రివర్స్లో కోటిలింగాల ఘాట్ అంతట వ్యాపించడంతో దుర్గంధం వెదజల్లుతోందని పలువురు ఆరోపిస్తున్నారు. ముఖ్యంగా గార్ల స్నానమాచరించే ప్రదేశాల్లో బ్లీచింగ్ చల్లిన దాఖలాలు లేవని తన స్నానా గోదావరి పుణ్యస్నానం ఆచరించిన వారికి పలు చర్మ వ్యాధులు సోకుతున్నాయని టూరిస్టు, స్థానికులు వాపోతున్నారు. ఇకనైనా పర్యటక శాఖ మంత్రి గాట్ల విషయంలో స్పందించి ఘట్లను పరిశుభ్రం చేసేందుకు చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

# అక్రమ పొగాకు వాణిజ్యాన్ని విచ్ఛిన్నం చేయాలనే తన నిబద్ధతను పునరుద్ఘాటించిన పీఎంఐ

**గాంధీనగర్ జులై 3 మనం న్యూస్:** ఫిలిప్ మోరిస్ ఇంటర్నేషనల్ ఇంక్.(పీఎంఐ) ఇండియా అనుబంధ సంస్థ, ఐపీఎం ఇండియా, ప్రపంచ నకిలీ ఉత్పత్తుల నిరోధక దినోత్సవం నాడు ఆదాయ నష్టాన్ని నివారించేందుకు, అనధికారిక ఆర్థిక వ్యవస్థను ఎదుర్కొనేందుకు, ఉత్పత్తి సమగ్రతను కాపాడటానికి తన ప్రయత్నాలను మూడు రెట్లు చేస్తూ, అక్రమ పొగాకు సంబంధాన్ని విచ్ఛిన్నం చేసేందుకు తన దృఢమైన నిబద్ధతకు కట్టుబడి ఉంటానని ప్రతిజ్ఞ చేసింది. ప్యాక్-లెవల్ ట్రాక్ అండ్ ట్రేస్ ను అమలు చేయాలనే భారతదేశం ఇటీవలి మైలురాయి నిర్ణయానికి అనుగుణంగా, పీఎంఐ నిబద్ధత నియంత్రణ అమలును బలోపేతం చేసేందుకు, నకిలీ పొగాకు ఉత్పత్తులను సమగ్ర పద్ధతిలో ఎదుర్కొనేందుకు మరింత సహకారాన్ని అందించే భవిష్యత్తును ఇది సూచిస్తుంది. అక్రమ పొగాకు వ్యాపారాన్ని నియంత్రించడం ద్వారా అనధికారిక పొగాకు ఆర్థిక వ్యవస్థను విచ్ఛిన్నం చేయడంలో, ఉత్పత్తి సమగ్రతను కాపాడడంతో పాటు, పొగాకు రైతులకు మెరుగైన జీవనోపాధిని నిర్ధారించడంలో పీఎంఐ సహాయపడుతుంది. ఈ చర్య ప్రపంచంలో 4వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా, గ్లోబల్ సౌత్‌కు నాయకత్వం వహించే భారతదేశం హోదాకు అనుగుణంగా ఉంటుంది.

# తనపై తప్పుడు కథనాలు రాస్తే చర్యలు తప్పవు: పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు



**జీలుగుమిల్లి,జూలై 3 మనం న్యూస్ :** కొంతమంది నాయకులతో కలిసి తనపై తప్పుడు కథనాలు రాసే వారిపైన చర్యలు తప్పవని పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు హెచ్చరించారు.గురువారం బర్రింకలపాడు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై ఆరు నెలలుగా సోషల్ మీడియాలో ఈ-పేపర్ యూట్యూబ్ లలో దుష్ప్రచారం చేస్తూ తన ప్రతిష్టను భంగ పరుస్తున్న వారిపై కేసులు పెట్టి జైలుకు పంపడం జరిగిందని తెలిపారు.నియోజకవర్గంలో సి.సి రోడ్లు,బి.టి రోడ్లు పలు అభివృద్ధి కార్యక్రమాలు చేస్తుంటే ఓర్వలేక తనపై తప్పుడు ప్రచారం చేయడం తగదని అన్నారు. సోషల్ మీడియా,ఈ-పేపర్,పి.డి.ఎఫ్ నుండి తనపై నిరాధార ఆరోపణలు చేసిన వ్యక్తిని అరెస్టు చేయడం దీనికి నిదర్శనమని అన్నారు.ప్రభుత్వానికి,ప్రజలకు మధ్య వారధిగా మీడియా పని చేయాలి గాని ఇటువంటి తప్పుడు రాతలు రాసి బ్లాక్మెయిలింగ్ కి పాల్పడడం సరికాదని సూచించారు.నా పైన తప్పుడు ఆరోపణలు చేసే వారిపైన కేసులు పెట్టి పరువు నష్టం దావా వేస్తానని హెచ్చరించారు.జర్నలిజం అంటే నాకు ఎంతో ఇష్టమని సమాజానికి ఉపయోగపడే విధంగా వారు నడుచుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సీనియర్ నాయకులు సరిపల్లి సత్యనారాయణ రాజు,పద్ధం వెంకటకృష్ణ,కూరం వెంకటేశ్వరరావు, కూటమి నాయకులు బుదుపుటి చిరంజీవి,తమ్మన సాంబ తదితరులు పాల్గొన్నారు.

# నిత్యావసరాలు అందజేత



**పాలకొల్లు, జూలై 3,మనం ప్రతి నిధి :** వడ్రంగి పని చేసుకుంటూ ముగ్గురు పిల్లలున్న కుటుంబాన్ని పోషించుకుంటూ వస్తున్న పాలకొల్లు పట్టణం 17 వ వార్డు కు చెందిన తామరపల్లి సుబ్రహ్మణ్యం కుడి కాలికి ఇన్ఫెక్షన్ సోకడంతో మోకాలి వరకు కాలు తొలగించారు. రెక్కాడితే గాని డొక్కాడని ఆ కుటుంబ పరిస్థితిని పలువురు వాకర్స్ క్లబ్ పాలకొల్లు దృష్టికి తీసుకురావడంతో స్పందించిన క్లబ్ అధ్యక్షుడు తటవర్తి సుధాకరరావు ఆ కుటుంబానికి 4 వేల రూపాయల విలువైన నిత్యావసరాలను క్లబ్ సభ్యులతో కలిసి అందించడంతో పాటు అవసరమైన మందులను క్లబ్ తరపున అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి షేక్ పీర్ సాహెబ్, ఉపాధ్యక్షుడు మానెం బసవరాజు, కోశాధికారి పోతుల ఉమాశంకర్ రావు, సభ్యులు జవ్వాజి కల్యాణ్, కర్రి కిరణ్ కుమార్ పాల్గొన్నారు...

# టిడిపి సీనియర్ నేత కోనేరు మురళిని పరామర్శించిన ఎమ్మెల్యే బండారు సత్యానందరావు



**కొత్తపేట జూలై 03 మనం న్యూస్.** రాజమహేంద్రవరం తెలుగుదేశం సీనియర్ నాయకులు కోనేరు మురళిని గురువారం ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పరామర్శించారు. మురళి కుమారుడు సుష్మంత్ వెంకట్ ఇటీవల స్వర్గస్తులవడంతో మురళి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం సుష్మంత్ చిత్ర పటానికి నివాళులర్పించి ఆయన ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించారు. ఎమ్మెల్యే సత్యానందరావు వెంట తూర్పుగోదావరి జిల్లా టిడిపి ప్రధాన కార్యదర్శి ఆళ్ళ గోవింద్, సెంట్రల్ డెల్టా ప్రాజెక్ట్ కమిటీ వైస్ చైర్మన్ కరుటూరి నరసింహారావు తదితరులు ఉన్నారు.

# గొల్లప్రోలులో డెంగ్యూ వ్యాధి నివారణ కార్యక్రమం



**గొల్లప్రోలు జూలై 3 మనం న్యూస్ :** గొల్లప్రోలు పట్టణం2వ సచివాలయం పరిధిలో అర్బన్ హెల్త్ సెంటర్ డాక్టర్ అమృత రావు ఆధ్వర్యంలో ప్రాణాంతకమైన వ్యాధులు మలేరియా డెంగ్యూ లాంటి వ్యాధులపై ప్రజలకు విస్తృతంగా అవగాహనకార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట అర్బన్ హెల్త్ సెంటర్ పలువురు సిబ్బందికార్యక్రమంలో పాల్గొన్నారు.

# జంగారెడ్డిగూడెం లో ఘనంగా మెకానిక్స్ డే



**జంగారెడ్డిగూడెం రూరల్ జులై 3 (మనం న్యూస్) :** జంగారెడ్డిగూడెంలో గురువారం మెకానిక్స్ డే నిర్వహించారు విజయదుర్గ మోటార్ సైకిల్ వర్కర్స్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది మెకానిక్లు సమాజంలో చాలా కీలకపాత్ర పోషిస్తున్నారు వాహనాలు యంత్రాలు ఎలక్ట్రానిక్ పరికరాలు సరిగ్గా పనిచేయడానికి వారి నైపుణ్యం ఎంతో అవసరమని పలువురు మెకానిక్స్ అన్నారు.

# గొల్లప్రోలు తాసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా



**గొల్లప్రోలు జూలై 3 మనం న్యూస్ :** మండల కేంద్రమైన గొల్లప్రోలు తాసిల్దార్ కార్యాలయం వద్ద గురువారం ఉదయం గొల్లప్రోలు మండలంచేబ్రోలుకి చెందిన70 మంది రైతులుఆందోళన చేపట్టారు. వివరాల్లో కివెళితే.సన్నీ బోయిన సుబ్బలక్ష్మి అనే రైతు చేబ్రోలు అయిపోయిన చేర్చి ఎకరా 55 సెంట్లు జిరాయితీ భూమి లో 45 సెంట్లు216వ జాతీయ రహదారినిర్మాణానికిప్రభుత్వం తీసు కోవడంతో సుబ్బలక్ష్మి కుటుంబంలో అనారోగ్యం కారణంగా 48 సెంట్లు భూమియాదవులపాపారావుకు విక్రయించామని తెలిపారు మిగిలిన 57 సెంట్లుజిరాయితీభూమికి అన్ని డాక్యుమెంట్స్ ఉన్నఅక్కడ 57 సెంట్లు భూమి కనిపించడం లేదు అని గొల్లప్రోలు తాసిల్దార్ కార్యాలయం వద్దసన్నీ బోయిన సుబ్బలక్ష్మి కుటుంబ సభ్యులు రెవెన్యూ కార్యాలయంలో అధికారులకు వినతిపత్రం ఇచ్చి ఆక్రమణలో ఉన్న మా 30 సెంట్లు భూమి అధికారులు కల్పించాలని వినతి పత్రం అందించారు అలాగే చేబ్రోలుసచివాలయంసర్వేర్ మల్లేష్ మండల సర్వేయర్ కాసులకు కక్కుర్తి పడుతూమా 30 సెంట్లు భూమిని రెవెన్యూ రికార్డు నుండి తొలగించారని సన్నీ బోయిన సుబ్బలక్ష్మి కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. అలాగే అదే కుటుంబానికి చెందిన 50 సెంట్లుభూ మి.రెవెన్యూరికార్డునుండి తొలగించా రంటూఆందోళన నిర్వహించారు దీనిపై కాకినాడ జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ మా జిరాయితీ భూమి మాకిప్పించేలా రెవిన్యూ రికార్డులలో మా పేర్లు నమోదయ్యేలా చర్యలు చేపట్టాలని చేబ్రోలు గ్రామానికి చెందిన ప్రజలు రైతులు కోరారు.

# ఆగస్టు 7న జాతీయ చేనేత దినోత్సవం



**పాలకొల్లు, జూలై 3,మనం ప్రతి నిధి :** స్థానిక వీవర్స్ కాలనీలోని వీవర్స్ కమ్యూనిటీ హాల్ నందు చేనేత కులాల సమాఖ్య సమావేశం గురువారం అధ్యక్షులు వట్టం గణేష్ అధ్యక్షతన జరిగింది.ఆగస్టు 7వ తేదీ జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా కొన్ని తీర్మానాల పత్రికను విడుదల చేయడమైనది. చేనేతను ప్రోత్సహించే దిశగా 7 వ తేదీన వీవర్స్ కమ్యూనిటీ హాల్లో చేనేత వస్త్రాల స్టాల్స్ ను వేయించడం జరుగునని అదే రోజు జలవనరుల శాఖ మాత్యులు డాక్టర్ నిమ్మల రామానాయుడు చేతుల మీదుగా చేనేత జెండాను ఆవిష్కరించడం ప్రతిభగల చేనేత కులాల విద్యార్థిని విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందజేయడం, అనంతరం 500 మందితో చేనేత జెండాల తో టౌన్ లో బైక్ ర్యాలీ తదుపరి లాకులు వద్ద చేనేత ముద్దుబిడ్డ స్వర్గీయ జాన నాగేశ్వరరావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం తదుపరి కమ్యూనిటీ హాల్ వద్ద బహిరంగ సభ జరుగునని తెలిపారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శి నీలం శెట్టి సత్యప్రసాద్, ఉపాధ్యక్షులు మానెం బసవరాజు, శాగా రాంబాబు, ట్రెజరర్ బాసిన సత్యనారాయణ, యర్రా శివాజీ, బాసిన గున్నేశ్వరరావు, బొండపల్లి చంద్రశేఖర్, సూదా కాంతారావు, సిద్ధాని మల్లేశ్వర అప్పారావు తదితర పెద్దలు తెలియజేసినారు.

# సమర్ధవంతంగా నేరాలను కట్టడి చేయగలుగుతున్నాం

– నిష్పక్షపాతంగా, పారదర్శకంగా ప్రజలకు సేవలు అందించడానికి ఎల్లప్పుడు జిల్లా పోలీసు శాఖ ముందు ఉంటుంది

– జిల్లా పోలీస్ అధికారులు, సిబ్బంది సహకారాలతో సమర్ధవంతంగా నేరాలను కట్టడి చేయగలుగుతున్నాం

– హాఫ్ ఇయర్లీ నేర సమీక్షాలో తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ డి. నరసింహ కిషోర్





**రాజమహేంద్రవరం, జూలై 3, మనం న్యూస్ :** నేరాలను జిల్లా పోలీస్ అధికారులు సిబ్బంది సహాయ సహకారాలతో సమర్ధవంతంగా కట్టడి చేయగలుగుతున్నామని జిల్లా పోలీస్ కార్యాలయం నందు గురువారం జరిగిన ఆఫ్ ఇయర్లీ సమీక్ష సమావేశంలో తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ డి నరసింహ కిషోర్ పేర్కొన్నారు. జిల్లాలో గత ఆరు నెలల్లో నమోదైన నేరాలు, వాటి పురోగతి, కేసుల పరిష్కారం, శాంతిభద్రతల పరిరక్షణ వంటి అంశాలపై తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో ఆఫ్ ఇయర్లీ సమీక్ష జరిగింది. ప్రతి కేసు పురోగతిని సమీక్షిస్తూ, కేసుల దర్యాప్తులో ఎదురవుతున్న సవాళ్లను, వాటిని అధిగమించే మార్గాలను గుర్తించారు. ముఖ్యంగా, సాక్ష్యాధారాల సేకరణ, నిందితులను పట్టుకోవడం, సకాలంలో చార్జ్‌షీట్‌లు దాఖలు చేయడం వంటి అంశాలపై ఎస్పీ ప్రత్యేక దృష్టి సారించారు. సైబర్ నేరాల పెరుగుదలను దృష్టిలో ఉంచుకొని, వాటి నియంత్రణకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. ప్రజలకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించాల్సిన ఆవశ్యకతను గురించి వివరించారు. మహిళలు, పిల్లలపై జరిగే నేరాలకు సంబంధించి తక్షణమే స్పందించాలని, బాధితులకు అండగా నిలవాలని అధికారులకు సూచించారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానాన్ని పటిష్టం చేసి, ప్రజలకు మరింత చేరువ కావాలని ఎస్పీ గారు పిలుపునిచ్చారు. అంతేకాకుండా, గంజాయి వంటి మాదక ద్రవ్యాల నియంత్రణకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి, సమర్థవంతంగా పనిచేయాలని ఆదేశించారు. నేటి సమీక్షలో గుర్తించిన లోపాలను సరిదిద్దుకొని, రాబోయే ఆరు నెలలకు స్పష్టమైన కార్యాచరణ ప్రణాళికను రూపొందించడమే ఈ సమావేశం ముఖ్య ఉద్దేశ్యం అని ఎస్పీ గారు తెలిపారు. ఈ సమీక్షా సమావేశంలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్)ఎన్.బీ.ఎం మురళీకృష్ణ, అడిషనల్ ఎస్పీ (క్రైమ్స్)ఎల్. అర్జున్, డి.ఎస్.పి( ఎస్ బి) బి. రామకృష్ణ ఇన్స్పెక్టర్ (ఎస్.బి) ఏ. శ్రీనివాసరావు, ఇన్‌స్పెక్టర్ ( డి సి ఆర్ బి) పవన్ కుమార్ రెడ్డి, జోనల్ డిఎస్పీలు, ఇన్‌స్పెక్టర్లు, సబ్ ఇన్‌స్పెక్టర్లు ఇతర అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# కుంగిపోతున్న నక్కల కండి గండి.

## ఆందోళన చెందుతున్న రైతన్నలు



**గొల్లప్రోలు జూలై3 మనం న్యూస్ :** గొల్లప్రోలు పరిధి నక్కల కండి కాలువ గట్టుగండి కుంగిపోవటంతో గొల్లప్రోలు మండలం సీతానగరం లక్ష్మీపురం మల్లవరంప్రాంతాలపంటభూములు ఆయకట్ట రైతులు ఆందోళన చెందుతున్నారు వివరాల్లోకి వెళితే గడచిన ఖరీబు సాగులో సంభవించిన వరదల కు నక్కలకండి కాలువగట్టు గండిపడి వేలాది ఎకరాల పంట భూములు నీట మునిగాయిదీనిపై కూటమిప్రభుత్వం రైతులకు నష్ట పరిహారంగా ఎకరాకి 10.000. చొప్పున రైతులు ఖాతాల్లో నగదుబదిలీచేసి రైతులనుఆదుకున్నకూటమి ప్రభుత్వంగా ప్రసిద్ధిగాంచి న ముఖ్యమంత్రి చంద్రబాబు ఉప ముఖ్యమంత్రిపవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు యుద్ధ ప్రాతిపదికన కాకినాడ జిల్లా కలెక్టర్ శాన్మోహన్ ఆదేశాలతో నక్కలకండిగట్టుగండి పూడ్చేందుకు 30 లక్షల రూపాయలు ప్రభుత్వం విడుదల చేసి ఎట్టకేలకు గండి పోర్చడం జరిగింది. మళ్లీ ఖరీబు సీజన్ రాకుండానే 30 లక్షల రూపాయల ప్రభుత్వ నిధులతో పూడ్చునటువంటి గండి ఒక్కసారిగా కుంగిపోవటంతో మళ్లీ రైతులలో మరింత ఆందోళన పెరిగింది దీనిపై పలువురు రైతులు ఇరిగేషన్ అధికారులు వైఫల్యం కొట్టొచ్చినట్లు కనిపిస్తుందన్నారు ఇరిగేషన్ వర్క్ ఏర్పడితే ఇరిగేషన్ అధికారులుఅక్కడఎక్కడకనిపించ రు దీనిపై కాంట్రాక్టర్లు ఇష్టానుసారంగా నాసిరకం పనులు నిర్వహిస్తూ ప్రభుత్వద సొమ్మును కాంట్రాక్టర్లు అధికారులు అడ్డగోలుగా మింగేస్తున్నారన్న ఆరోపణలు సర్వత్రా వినిపిస్తున్నాయి ఈతొలకరి సీజన్లో గండి పడితే రైతులకు తీరని నష్టం వాటిల్లుతుంది అనిరైతులుఆందోళన చెందుతున్నా రు. దీనిపై జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ ఇరిగేషన్ పనులు వద్ద పర్యవేక్షణ లేని అధికారుల పైన నాసిరకంగా పనులు ముగిస్తున్న కాంట్రాక్టర్ పైన శాఖాపరమైన చర్యలు చేపట్టాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

# రుషికొండ బీచ్‌ను సందర్శించిన మంత్రి కందుల దుర్గేష్

బ్లూఫ్లాగ్ సర్టిఫికేషన్ పునరుద్ధరణ తర్వాత పరిశీలన

బ్లూ ఫ్లాగ్ ప్రమాణాల స్థాయిని కొనసాగిస్తాం..

బీచ్ సుందరీకరణకు మరిన్ని చర్యలు తీసుకుంటామని హామీ

రుషికొండ బీచ్ లో పర్యాటక సందడి పెరగడానికి అవసరమైన చర్యలపై చర్చ

అనంతరం జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ తో కలిసి సాగర తీరంలో డబుల్ డెక్కర్ బస్సుల పరిశీలన

పర్యాటకులకు, నగరవాసులకు అనుభూతి భరితమైన, పర్యావరణహితమైన ప్రయాణాన్ని అందిస్తామని వెల్లడి








విశాఖపట్నం జూలై 3 మనం ప్రతినిది: పరిశుభ్రత, భద్రత, పర్యావరణ నిర్వహణ, ట్రాఫిక్ మేనేజ్ మెంట్, ఘన వ్యర్థ పదార్థాల నిర్వహణ, గ్రే వాటర్ నిర్వహణ, మౌలిక సదుపాయాలు తదితర అంశాలను జిల్లా యంత్రాంగం, శాఖల సమన్వయం, రాజకీయ నాయకత్వంతో ప్రణాళికాబద్ధంగా కొనసాగిస్తామని మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. గురువారం భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, విశాఖ జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్, జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ తో కలిసి విశాఖపట్నంలోని రుషికొండ బీచ్ లో మంత్రి కందుల దుర్గేష్ పర్యటించారు. రుషికొండ బ్లూ ఫ్లాగ్ బీచ్ లో సౌకర్యాలను నిశితంగా పరిశీలించారు. బీచ్ లో దుకాణాలు నడుపుతున్నవాళ్లు, లైఫ్ గార్డులు తమ దృష్టికి తీసుకువచ్చిన సమస్యలకు తగిన పరిష్కారం చూపిస్తామని హామీ ఇచ్చారు. బీచ్ లో బ్లూ ఫ్లాగ్ ప్రమాణాల స్థాయిని కొనసాగించడమే కాకుండా బీచ్ సుందరీకరణకు మరిన్ని చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. అదే విధంగా బీచ్ లో పర్యాటక సందడి పెరగడానికి అవసరమైన చర్యలపై చర్చించామని మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. అనంతరం బీచ్ రోడ్డులో తిరగనున్న డబుల్ డెక్కర్ ఈవీ బస్సులను పరిశీలించారు. పర్యాటక ఆకర్షణగా నిలవబోతున్న హాప్ ఆన్, హాప్ ఆఫ్ ఎలక్ట్రిక్ డబుల్ డెక్కర్ బస్సులు త్వరలోనే విశాఖ నగరంలో సేవలందించనున్నాయని తెలిపారు. పర్యాటకులకు, నగరవాసులకు అనుభూతి భరితమైన, పర్యావరణహితమైన ప్రయాణాన్ని అందిస్తాయన్నారు. డబులు డెక్కర్ బస్సులు విశాఖ పర్యాటక రంగాన్ని కొత్త దిశలో తీసుకెళ్తుందని మంత్రి కందుల దుర్గేష్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ విశాఖ అనగానే సుందరమైన ప్రకృతి రమణీయత ప్రాంతాలు కళ్లముందు కదలాడుతాయని అన్నారు. బ్లూఫాగ్ బీచ్ సర్టిఫికేషన్ అంటే ఎన్నో పారామీటర్స్ చూసి అందించే అంతర్జాతీయ స్థాయి గుర్తింపు అన్నారు. తద్వారా ప్రభుత్వానికి ఆదాయ వనరులు పెరిగి, స్థానికంగా ఉపాధి అవకాశాలు కల్గుతాయన్నారు. బ్లూఫ్లాగ్ సర్టిఫికేట్ ఉన్న బీచ్ లను విదేశీ పర్యాటకులు సైతం ఎక్కువగా సందర్శించే వీలుందన్నారు. ఈ క్రమంలో డెన్మార్క్ కు చెందిన ఫౌండేషన్ ఫర్ ఎన్విరాన్ మెంటల్ ఎడ్యుకేషన్ (ఎఫ్ఈఈ) సంస్థ అందించిన బ్లూఫాగ్ సర్టిఫికేషన్ ను నిర్ణీత ప్రమాణాలు పాటించి కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. పర్యావరణహిత, ప్రమాదరహిత బీచ్ గా గా పేరున్న రుషికొండ బీచ్ లో పరిశుభ్రత, సౌకర్యాలు అద్భుతంగా ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. అందరికీ ఉపయోగపడేలా, అందంగా కనిపించేలా, నిత్యం పరిశుభ్రతను పాటించేలా, సందర్శకులకు అందుబాటులో ఉండేలా జిల్లా యంత్రాంగం, ప్రజలు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరాన్ని వెల్లడించారు. బీచ్ పరిశుభ్రతపై పర్యాటకులకు అవగాహన కల్పించాలన్నారు. కలకాలం బ్లూఫ్లాగ్ సర్టిఫికేషన్ ఉండే విధంగా ఏ రకమైన చర్యలు తీసుకోవాలని చర్చించామన్నారు. తరుచూ సముద్రగాలులు వీస్తుండటం వల్ల బీచ్ లో కట్టడాలు కట్టేందుకు ఇబ్బంది ఉన్న మాట వాస్తవం అని మంత్రి దుర్గేష్ అన్నారు. మురుగునీరు ద్వారా వచ్చే చెత్తను ఎప్పటికప్పుడు తొలగించాల్సిన అవసరముందన్నారు.. వీటన్నింటిపై దృష్టిసారించామన్నారు. అనవసరమైన కట్టడాలను కూల్చేసి చూడ్డానికి అందంగా, పరిశుభ్రమైన బీచ్ గా కనిపించేలా చర్యలు తీసుకుంటామన్నారు. గత ప్రభుత్వ నిబంధనల వల్ల ఇటీవల బ్లూఫాగ్ బీచ్ సర్టిఫికేషన్ కు కొన్ని అవాంతరాలు వచ్చాయని గుర్తుచేశారు. దాన్ని అధిగమించి మళ్లీ బ్లూఫాగ్ సర్టిఫికేషన్ వచ్చేందుకు చర్యలు తీసుకున్నామన్నారు. రూ.24 లక్షలతో సుందరంగా తీర్చిదిద్దేందుకు పర్యాటక శాఖ తరపున ఖర్చు చేయడానికి నిర్ణయించామన్నారు. ఈ నేపథ్యంలో బీచ్ కు వచ్చే సందర్శకులకు ఏయే సౌకర్యాలు కల్పించాలన్న అంశంపై దృష్టి సారించామని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. పిల్లలు ఆడుకునేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని, పచ్చదనం పెంచాలని నిర్ణయించామన్నారు. సమగ్ర కార్యాచరణ ఏర్పాటు చేసుకొని ముందుకు వెళ్తామన్నారు. టూరిజం శాఖ, జిల్లా యంత్రాంగం, మున్సిపాలిటీ, రాజకీయంగా ఇలా అందరూ సమన్వయం చేసుకొని ఈ ప్రాంతాన్ని అద్భుత ప్రాంతంగా తీర్చిదిద్దుతామన్నారు. ఈ ఒక్క బీచే కాకుండా రాష్ట్రంలో మరిన్ని బీచ్ లకు బ్లూఫ్లాగ్ సర్టిఫికేషన్ వచ్చేందుకు చర్యలు చేపడతామన్నారు.. 974 కి.మీల సముద్రతీరాన్ని పర్యాటకులు సందర్శించేలా చర్యలు ఉంటాయన్నారు.. వాటర్ స్పోర్ట్స్, వెల్ నెస్ సెంటర్లు, ఎకో, అడ్వెంచర్ టూరిజంలకు ప్రాధాన్యతనిస్తున్నామన్నారు. గడిచిన ఐదేళ్లలో రాష్ట్రంలో సరైన రాజకీయ నాయకత్వం లేకపోవడంవల్ల పుదచ్చేరి ప్రభుత్వం ఆపేసిన కార్డేలియా సముద్ర విహార నౌకను తిరిగి ప్రారంభించామని మంత్రి దుర్గేష్ గుర్తుచేశారు. ఈ అంశంపై గతంలో బెంగుళూరులో జరిగిన పర్యాటక సదస్సులో తాను పాండిచ్చేరి మంత్రితో చర్చించి నౌకను ప్రారంభించేందుకు అవసరమైన చర్యలు తీసుకున్నానని తెలిపారు. అంతర్జాతీయ క్రూజ్ టర్మినల్ ను విశాఖ పోర్టు అథారిటీ వాళ్లు అద్భుతంగా నిర్మించారని తెలిపారు.. త్వరలోనే క్రూజ్ టూరిజం అభివృద్ధి చెందుతుందని భావిస్తున్నానన్నారు. ప్రస్తుతం సెప్టెంబర్ వరకు నాలుగు పర్యాయాలు మాత్రమే నడపాలని నిర్ణయించామని, అనంతరం ఏడాదిలో 365 రోజులు నడిచేలా చర్యలు తీసుకుంటామన్నారు. క్రూజ్ టూరిజం ద్వారా పర్యాటకులను మరింత ఆకర్షించాలని భావిస్తున్నామన్నారు. విశాఖకు వచ్చే పర్యాటకులు కేవలం సముద్రప్రయాణం చేయడం మాత్రమే కాదు స్థానికంగా ఉన్న ప్రాంతాలను సందర్శించేలా టూరిజం సర్క్యూట్ లను ఏర్పాటు చేస్తామని మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు.

# పట్టిసీమ ఎత్తిపోతల నుండి నీటిని విడుదల చేసిన మంత్రి నిమ్మల





**పోలవరం, జూలై 3 మనం న్యూస్ :** పట్టిసీమ ఎత్తిపోతల పథకం నుండి గురువారం నీటిపారుదలశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు నీటిని విడుదల చేశారు. గురువారం మధ్యాహ్నం పట్టిసీమ ఎత్తిపోతల పథకం వద్ద ప్రత్యేక పూజలు చేసిన ఆయన స్విచ్ ఆన్ చేసి ఆరు మోటార్ల ద్వారా 428 టిఎంసిల గోదావరి జలాలను కృష్ణ డెల్టాకి విడుదల చేశారు.గోదావరికి వరదలు వచ్చిన నేపథ్యంలో కృష్ణా డెల్టాకి గోదావరి జలాలను విడుదల చేయడం జరిగిందని, రైతు శ్రేయస్సే కూటమి ప్రభుత్వ ధ్యేయమని, రైతుల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం నిరంతరం పనిచేస్తుందని మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. ఈ కార్యక్రమంలో పోలవరం ఎంఎల్ఏ చిర్రి బాలరాజు,కొవ్వూరు ఎంఎల్ఏ ముప్పిడి వెంకటేశ్వర రావు, గోపాలపురం ఎంఎల్ఏ మద్దిపాటి వెంకట రాజు, ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాస్, సాగునీటి సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు, కృష్ణ తూర్పు డెల్టా ప్రాజెక్టు కమిటీ వైస్ చైర్మన్ వల్లూరుపల్లి గణేష్, డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ లు యార్లగడ్డ రవిబాబు,చలసాని శ్రీధర్, కొత్తూరు నీటి సంఘం అధ్యక్షులు పాదం ప్రసాద్ పోలవరం పంచాయతీ మాజీ ఉపసర్పంచ్ మంగిని వెంకటరమణ, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, కూటమి నాయకులు పాల్గొన్నారు

# తడి పొడి చెత్త సేకరణపై అవగాహన



**కాట్రేనికోన జులై 3 మనం న్యూస్ :** పరిసరాల స్వచ్ఛత ప్రతి ఒక్కరి బాధ్యతగా తడి,పొడి చెత్త విడివిడిగా కేటాయించి పారిశుధ్య నిర్వహణ ట్రాక్టర్ వచ్చినప్పుడు వారికి అందజేయాలని అమలాపురం డివిజనల్ పంచాయతీ అధికారి పి బొజ్జి రాజు అవగాహన కల్పించారు.కాట్రేనికోన మండల పరిధిలోని పల్లంకుర్రు, కాట్రేనికోన, గెద్దనపల్లి, చెయ్యేరు,పెనుమళ్ళ,తదితర గ్రామ పంచాయతీలలో గురువారం ఆయన పర్యటించారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రత బాధ్యతగా స్వీకరించిన నాడే ఆరోగ్య వంతమైన సమాజంలో జీవించవచ్చున్నారు,తడి,పొడి చెత్త సేకరించి డంపింగ్ యార్డులకు తరలించి సేంద్రియ ఎరువులు తయారీకి వినియోగిస్తారన్నారు. మండల పరిధిలో వివిధ గ్రామాల్లో పారిశుధ్య పనులను వేగవంతం చేయాలని కార్యదర్శులకు ఆదేశించారు,ఈ కార్యక్రమంలో ఎంపిడిఓఎస్ వెంకట చలం , డిప్యూటీ ఎంపిడిఓ మమత, గ్రామ కార్యదర్శిలు.పోలిశెట్టి రామారావు, జె వివి సత్యనారాయణ,ఎమ్ టి వి వర్మ,విత్తనాల వెంకట రమణ, పలు శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

# బస్ స్టాండ్ పరిశీలించి న ఆర్ ఎం




**కాట్రేనికోన జులై 3 మనం న్యూస్ :** కాట్రేనికోన గేట్ సెంటర్ నందు ఉన్న ఆర్ టి సి బస్ స్టాండ్ నందు ఉన్న లీజ్ షాపులు, ఆ ప్రక్కన ప్రయాణికులు కోసం కేటాయించ బడిన స్థలం ను గురువారం ఏ పి ఎస్ ఆర్ టి సి రీజినల్ మేనేజర్ ఎస్ టి పి రాఘవ కుమార్, అమలాపురం డిపో మేనేజర్ సి హెచ్ సత్యనారాయణ మూర్తి తో కలిసి పరిశీలించారు. ప్రయాణికులు ఉండేందుకు వీలుగా బస్ స్టాండ్ ఖాళీ ప్రదేశాన్ని పరిశుభ్రం గా ఉండేవిధంగా చూడాలని షాప్ యజమానులు కు సూచనలు చేశారు. ఈ కార్యక్రమం లో సూపెర్వైజర్ వరహాలు బాబు షాప్ లీజ్ దారులు ఉన్నారు.

# పవన్ కళ్యాణ్ 'హరిహర వీరమల్లు' ట్రైలర్ ఆవిష్కరణ

## జనసేన శ్రేణుల, మెగా అభిమానుల సంబరాలు!







**రాజమహేంద్రవరం, జులై 3, మనం న్యూస్ :** రాజమహేంద్రవరం నగరంలో జనసేన పార్టీ అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ నటించిన ప్రతిష్టాత్మక చిత్రం 'హరిహర వీరమల్లు' ట్రైలర్ ఆవిష్కరణ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. స్థానిక సాయి కృష్ణ థియేటర్లో అనుశ్రీ సినిమా అధినేత శ్రీ అనుశ్రీ సత్యనారాయణ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది. జనసేన కార్యకర్తలు, పవన్ కళ్యాణ్ అభిమానులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఈ వేడుకను ఉత్సాహంగా జరుపుకున్నారు. పవన్ కళ్యాణ్ ట్రైలర్ విడుదల సందర్భంగా థియేటర్ పరిసరాలు పండుగ వాతావరణాన్ని తలపించాయి. అభిమానుల కోలాహలం, "జై పవన్ కళ్యాణ్" నినాదాలతో సాయి కృష్ణ థియేటర్ మార్మోగిపోయింది. అభిమానులు కేరింతలు, ఈలలతో తమ అభిమాన నటుడి కొత్త సినిమా ట్రైలర్‌ను స్వాగతించారు. ఈ సందర్భంగా అనుశ్రీ సినిమా అధినేత అనుశ్రీ సత్యనారాయణ మాట్లాడుతూ, ఈరోజు ఉప ముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్ సినిమా హరిహర వీరమల్లు ట్రైలర్ సూపర్ సూపర్ హిట్ అని పేర్కొన్నారు. ఈ సినిమా జూలై 24న విడుదలవుతున్న శుభసందర్భంగా సినిమా సూపర్ డూపర్ హిట్ అవుతుందని ఆయన పేర్కొన్నారు. జనసేన కార్యకర్తగా తాను మొదలుపెట్టిన ప్రస్థానం ఇప్పటికీ అదే అభిమానంతో కొనసాగుతుందని, మెగా కుటుంబం పట్ల అపారమైన గౌరవం, అభిమానంతో అన్ని కార్యక్రమాలను నిర్వహిస్తానని ఆయన పేర్కొన్నారు. పవన్ కళ్యాణ్ ఉప ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత విడుదలవుతున్న సినిమా కావడంతో 'హరిహర వీరమల్లు' ట్రైలర్‌కు విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# జిల్లా ఉద్యానవన అధికారి గా నేతల మల్లికార్జునరావు



**రాజమహేంద్రవరం, జూలై 03, మనం న్యూస్ :** జిల్లాలో హార్టికల్చర్ రంగంలో అంతర్ పంటల సాగు విస్తీర్ణం పెంచడం పై దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి స్పష్టం చేశారు. గురువారం స్థానిక కలెక్టర్ ఛాంబర్ లో కలెక్టర్ ను మర్యాద పూర్వకంగా జిల్లా హార్టికల్చర్ అధికారి కలిసి మొక్కను అందచేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ అనుబంధ రంగాల్లో మెరుగైన ఫలితాలు సాధించడం పై దృష్టి సారించాలని స్పష్టం చెయ్యడం జరిగిందని తెలిపారు. అందుకు అనుగుణంగా కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని, ప్రస్తుత ఆర్థిక సంవత్సరం లో నిర్దేశించిన లక్ష్యాలను సాధించేందుకు పకడ్బందీ కార్యాచరణ అమలు చేయడం ఆదేశించారు. ఇటీవల పదవి విరమణ చేసిన డీ హెచ్ వో బి. సుజాత కుమారి స్థానంలో కాకినాడ జిల్లా నుండి బదిలీ పై జిల్లా కు రావడం జరిగిందనీ నేతల మల్లిఖార్జున రావు తెలిపారు. గతంలో కోనసీమ జిల్లా ఉద్యానవన అధికారిగా పని చేసినట్లు పేర్కొన్నారు. ఏపీ వ్యవసాయ విశ్వవిద్యాలయం, రాజేంద్రనగర్ హైదరాబాద్ నుండి వ్యవసాయ కళాశాల నుండి బిఎస్సీ వ్యవసాయం పూర్తి చెయ్యడం జరిగిందన్నారు. 1996 లో ప్రభుత్వ సర్వీస్ లోకి రావడం జరిగిందన్నారు. గతంలో కడియం, కోరుకొండలలో ఉద్యానవన అధికారిగా పని చేసినట్లు తెలిపారు. ప్రభుత్వ సర్వీస్ లోకి రావడానికి ముందు ప్రైవేట్ రంగంలో ఎరువులు మరియు పురుగు మందుల కంపెనీలలో పని చెయ్యడం జరిగిందని ఆయన తెలిపారు. కలెక్టర్ ను కలిసిన వారిలో జిల్లా సూక్ష్మ నీటిపారుదల అధికారి ఏ దుర్గేష్, రిటైర్డ్ డి హెచ్ వో బి సుజాత కుమారి, కడియం మండలం హార్టికల్చర్ అధికారి డి. సుధీర్ కుమార్ లు ఉన్నారు.